శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ప్రజల సమస్యలు జగనన్న సురక్షతో పరిష్కారం



**సైదాపురం జులై 1 ప్రభాతవార్త** గ్రామ సుపరిపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సర్వే ద్వారా ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని జడ్పి సిఇఒ ,మానటరింగ్ అధికారి బి . చిరంజీవి తెలిపారు. మండల పరిధిలోని అనంతమడుగు ,చాగణంరాజుపాళెం గ్రామ సచివాలయాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతమడుగు కార్యక్రమంలో ఆయన పాల్గోని ప్రజాప్రతినిదుల సమక్షంలో అర్హులైన ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్లు,రేషన్‌కార్డులు ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అనంతమడుగు,చాగణంరాజుపాళెంగ్రామాలలో 7 రోజులలో జగనన్న సురక్ష సర్వేద్వారా అధికారులు సచివాలయ సిబ్బంది వాలింటరీలు,ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మాట్లాడి వారికి అవసరమైన సేవలకు సంబందించిన అభ్యర్ధనను రిజిష్టర్ చేసుకొని వారికి ఉచితంగా సర్టిఫికేట్లు రేషన్‌కార్డులు అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష సర్వే ద్వారా ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, తహసిల్దారు శ్రీనివాసులు, ఏఒ పురుషోత్తమ్ శివకుమార్,జడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య,గ్రామ సర్పంచ్ వెంకటరమణమ్మ,సొసైటీ అద్యక్షులు శివకుమార్, ఎంపిటిసి వెంకటరమణయ్య, ఇఒపిఆర్‌డి చైతన్యకృష్ణా, నందిమండలం అభిరాజ్, మండల అధికారులు పాల్గోన్నారు.

## సేవ చేయడంలో ప్రధాన పాత్ర వైద్యులదే



**నెల్లూరు జూలై 1, ప్రభాతవార్త-వైద్యం** ప్రజలకు సేవలను అందించడంలో ప్రధాన పాత్ర వైద్యులదేనని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కొనియాడారు. శనివారం నేషనల్ వైద్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ ఆసుపత్రిలో డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి మాట్లాడుతూ రోగులకు సేవలందిస్తున్న వైద్యులను దైవంతో సమానంగా రోగులు చూస్తారన్నారు. క్యాన్సర్ ఆసుపత్రిలో ప్రతి వైద్యుడు సేవా దృక్పథంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం నాగేశ్వరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి లక్ష్మి, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ హరితరాణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోగుల కౌన్సిలర్ కన్యాకుమారి, జూనియర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బద్దివోలులో సురక్ష ప్రారంభం



**మనుబోలు,జులై1,ప్రభాతవార్త**:రాష్ట్ర వ్యాప్తంగ 3లక్షలా 65వేలమంది వాలంటీర్లు 1,50వేలమంది సచివాలయ ఉద్యోగులు 3వేలమంది అదికారులు ప్రతి జిల్లాకు రాష్ట్రస్తాయి అదికారి పర్యవేక్షణలో 15వేల సురక్షా క్యాంపులు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్‌కార్పోరేషన్ మంత్రి వర్యులు కాకాణి గోవర్దనరెడ్డి తెలిపారు.మండలంలోని బద్దివోలు గ్రామంలో జిల్లాస్తాయిలో మొదటిసారిగ శనివారం ఉదయం జల్లా కలెక్టర్ హరినారాయణ,జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ సమక్షంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంబించారు.రాష్ట్ర వ్యాప్తంగ ప్రజలకు అండగా నిలబడాలన్న తపనపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనని మంత్రి పేర్కొన్నాడు.చుక్కల భూములకు శాస్వతపరిష్కారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని తెలిపారు.అమ్మవడి,ఆసర,ఫీజ్‌రీఎంబర్స్‌మెంటు,వై.ఎస్.ఆర్ చేయూత,రైతుబరోస,నేతన్ననేస్తం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.గడప,గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో వార్డు సభ్యులనుంచి,మంత్రివరకు గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి సమస్యలు తెలుసుకున్నామని గుర్తుచేశారు.అర్హతకలిగివుండి లబ్దిచేకూరని వారికోసం జగనన్న సురక్షకు శ్రీకారంచుట్టామని మంత్రి వివరించారు.ఈసమావేశానికి విచ్చేసిన కలెక్టర్ హరినారాయణ మాట్లాడుతు సర్వేపల్లి నియోజకవర్గంలో బద్దివోలు గ్రామంలో సురక్ష ప్రారంబించామని అన్నారు.మహాత్మాగాంది ఆశయాలను నెరవేర్చే ప్రయత్నంలో గడప,గడపకి పరిపాలన అందించేందుకు 2019నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్తను తీసుకొచ్చారని చెప్పారు.కులం,మతంతో సంబందం లేకుండ జగనన్న సురక్షలో 11రకాల సర్టిఫికేట్లు అందజేస్తున్నామని చెప్పారు.అనంతరం ముందుగ మంత్రి,కలెక్టర్ చేతులమీదుగ లబ్దిదారులకు సర్టిఫికేట్లు పంపిణీచేశారు.సర్పంచ్ ఉగ్గమూడి శశిరెడ్డి,ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,వై.సిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి,నాయకులు గేదం మల్లికార్జునరెడ్డి,వల్లూరు హర్షవర్దన్‌రెడ్డి,భీమవరపు బాలకృష్ణారెడ్డి,సూలం మాజీసర్పంచ్ బద్దివోలు కృష్ణయ్య పలువురికి సర్టిఫికేట్లు అందజేశారు.మంత్రికి బారీ ఎత్తున వెంగనపాళెం నుంచి బద్దివోలు గ్రామం వరకు పార్టీ నాయకులు స్వాగతం పలికే ప్లెక్సీలను పెట్టారు.ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ వెంకటేశ్వర్లు,కార్యదర్శి మల్లి చెంచుబాబు,డిజిటల్ అసిస్టెంటు జొన్నలగడ్డ శ్యామల,వెల్ఫేర్ అసిస్టెంటు జి కళ్యాణి,ఇంజనీరింగ్ అసిస్టెంటు బెరిసి,అగ్రాకల్చర్ అసిస్టెంటు సౌందర్యసుధ,మహిళా పోలీస్ హర్షవీణ,వై.సి.పినాయకులు ముంగర రవీంద్రరెడ్డి,వాసిరెడ్డి రామిరెడ్డి,ఆవుల మనోహర్‌రెడ్డి,గుండాల ఆదినారాయణ,గోపిరెడ్డి,కలిచేటి జయశేఖర్‌రెడ్డి,పి శీనయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికీ సంక్షేమం



**నెల్లూరు కార్పొరేషన్,జూలై1,ప్రభాతవార్త** ప్రజాసమస్యలు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికీ సంక్షేమం సాధ్యమని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ తెలిపారు.స్థానిక రూరల్ నియోజకవర్గం పరిధిలోని 1,25,38,41డివిజన్లు,నగర నియోజకవర్గ పరిధిలోని 13,14 డివిజన్లలో మొత్తం 19సచివాలయాల్లో శనివారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో పాల్గొని లబ్ధిదారుల ఫిర్యాదులను పరిశీలించారు.తొలిరోజు మొత్తం 5412 అర్జీలను అందుకుని ఆయా సేవలను గాను లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.అదేవిధంగా జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాలలో ఆధార్ అప్డేట్ సెంటర్,మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందించామని తెలిపారు.సచివాలయ సిబిరాలలో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్,హెల్ప్‌డెస్క్,రిజిస్ట్రేషన్,డెస్కుల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.జగనన్న సురక్ష క్యాంపు ద్వారా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు,(కుల,మత,దువీకరణ పత్రాలు),ఆదాయ దృవీకరణ పత్రం,జనన,మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆస్థిపన్ను,పేరు మార్పు చేర్పుల,మొబైల్‌నెంబర్ అప్‌డేట్,రేషన్ కార్డు విభజన, సభ్యుల తొలగింపు మరిన్నిసేవలు అందించామని కమిషనర్ వివరించారు.ఈ కార్యక్రమంలో నగర శాసనసభ్యులు పి.అనిల్‌కుమార్ యాదవ్,విజయా డైరీ చైర్మన్ రంగారెడ్డి,స్థానిక డివిజన్ల కార్పొరేటర్లు,నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.8.75లక్షలు

**వలేటివారిపాలెం జూలై1 , ప్రభాతవార్త** మాలకొండలోని శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. ఈ శనివారం స్వామివారికి రూ.8,75,503లు మేర ఆదాయం సమకూరింది. అష్టోత్తర పూజల వలన రూ.6,650లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.26,480లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.48,200లు,వాహనపూజల వలన రూ.5,920లు, ప్రత్యేకదర్శనం రూ.2,43,400లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.860లు, రూముల అద్దెలు రూ.30,250లు,కవర్లు అమ్మకం వలన రూ.6300లు,అన్నదానం నిమిత్తం రూ.2,63,933లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,99,010లు,ఇతరములు రూ.44500లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా పరిపాలన



**వెంకటాచలం జూలై 1 ప్రభాతవార్త** దేశంలో ఏ రాష్ట్రంలో కూడ అమలు చేయనటువంటి అభివృద్ధి సంక్షేమా కార్యక్రమాలు ప్రజల ముంగిటికే పరిపాలన సాగిస్తున్న చరిత్ర వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కొన్నారు.మండల పరిదిలో ఇస్కపాళెంలో జగనన్న సురక్ష పదకంలో భాగంగా జిల్లా కలెక్టర్ హరినారయణన్,జాయింట్ కలెక్టర్ కూర్మనాద్‌తో కలిసి జగనన్న సురక్ష కార్యక్రములో పాల్గోన్నారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ అనేక సంక్షేమా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ అమలు విదానంలో ఎక్కడనైనా లోపాలు ఉంటే పదకాలు అందకుండా ఉంటే అర్హులైన ప్రతి లబ్దిదారునికి నేరుగా ఉచితంగా సచివాలయ ద్వారా 11 రకాలు పదకాలను అందజేందుకు జగనన్న సురక్ష కార్యక్రమును ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యామందికి పూర్తి స్థాయిలో పదకాలు అందించాలనే లక్ష్యంతో అదికారులు ప్రజా ప్రతినిదులు కలిసి పని చేయలన్నారు.ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిద్ది సమస్యను పరిష్కరించాలని కోరారు.ఇలాంటి కార్యక్రము ఎవ్వరు అమలు చేయలేదని చుక్కల భూములు సాదబైనా భూములు పరిష్కరించటం జరిగ్గిన్నారు.ముందుగా వాలీంటర్లు ప్రతి ఇంటికి వెళ్లీ కుటుంబ సభ్యులతో మాట్లడి అవసయ్యెప దృవీకరణ పత్రాలకు దరాఖస్తు చేయించి అందజేయటం జరుగుతుందన్నారు.అనంతరం .కలెక్టర్ హరినారాయణన్ మాట్లడుతూ నెల రోజులు పాలు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గాందీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాదనకు నాలుగేళ్ల క్రింతం ముఖ్యమంత్రి రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నారనీ అందులో మెదటి ప్రజలు ఇంటి వద్దకే పరిపాలన వచ్చే విదంగా వాలీంటర్లు వ్యవస్తను ఏర్పాటు చేశారన్నారు.పరిపాలన వికేంద్రకరణ దశగా 2000 జనాభాకు ఒక్క సచివాలయని ఏర్పాటు చేసి గ్రామ స్దాయికి పరిపాలన తీసుకోని రావటం జరిగందన్నారు.ఈకార్యక్రములో తహశీల్దార్ కృష్ట ఎంపీడివో వెంకట రమేష్,ఉప ఎంపిపి కనుపూరుకోదండరామిరెడ్డి,రఘునందన్‌రెడ్డి,సర్పంచ్ అడపాల ఏడుకోండలు కీషార్‌రెడ్డి,మోహన్‌నాయడు భాస్కర్‌నాయడు,జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య తదితరులు పాల్గోన్నారు.

## శిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్,జూలై1,ప్రభాతవార్త** జిల్లాలో మాతృ,శిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ వైద్యాధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని శంకరన్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ వైద్యశాఖ,ఐసిడిఎస్ అధికారులతో గత ఏప్రిల్,మే నెలల్లో జిల్లాలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన ఎనిమిది శిశు మరణాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృ,శిశు మరణాల నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.తీసుకోవాల్సిన పౌష్టికాహారం,ఆరోగ్య సూత్రాలను,జాగ్రత్తలను తల్లులకు,గర్భిణీలకు క్షేత్రస్థాయిలో వైద్య,ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచనలు ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.శిశు మరణాలపై జరిగిన సంఘటనలపై తదుపరి సమావేశంలో పూర్తిస్థాయిలో నివేదికలతో సంబంధిత శాఖ అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యం కోసం వచ్చినప్పుడు సంబంధిత వైద్యులు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని,రోగి యొక్క పరిస్థితి క్రిటికల్‌గా ఉంటే కాలయాపన చేయకుండా వెంటనే జిజిహెచ్‌కు రెఫర్ చేయాలని ఆదేశించారు. డిఎంహెచ్ఓ పెంచలయ్య,డిప్యూటి డిఎంహెచ్ఓ బ్రిజిత,డిఐఓ సెలినాకుమారి, ఐసిడిఎస్‌పిడి సౌజన్య, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## విజయ డెయిరీ నూతన ఎండీగా పిసి.కృష్ణమోహన్ బాధ్యతల స్వీకరణ



**నెల్లూరు,జులై1 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి(విజయ డెయిరీ) నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా పిసి.కృష్ణమోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురం విజయ డెయిరీలో జరిగిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో డెయిరీ మాజీ ఎండి కె.కృష్ణమెహన్ నూతన ఎండికి బాధ్యతలు అప్పగించారు. సంస్థ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పాలకవర్గ సభ్యులు తలచీరు సుబ్బరాయుడు, కృష్ణారెడ్డిలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. డెయిరీ సిబ్బంది, యూనియన్ నాయకులు ఆయనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎండి పిసి.కృష్ణమోహన్ మాట్లాడుతు డెయిరీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని తెలిపారు. డెయిరీ లాభాల బాటలో పయనించాలంటే అదికారులు సమీష్టిగా విదులు నిర్వహించాలన్నారు. గ్రామల్లో, మండలాల్లో పాల సేకరణ పెంచాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పాలు, పాల పదార్ధాల విక్రయాలను పెంచుకునేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, శివయ్య,వెంకటేశ్వర్లు, రవి, సుకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో ప్రత్యేక దృష్టి కనపరచాలి



**నెల్లూరు క్రైమ్, జూలై 1, ప్రభాతవార్త** పోలీసు అధికారులు నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి కనపరిచి, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తిరుమల్లేశ్వరరెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి పోలీసు అధికారులు, మహిళా పోలీసులతో జిల్లా ఎస్పీ తిరుమల్లేశ్వరరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం సమస్యలను తెలుసుకోవడానికి పోలీసు డిపార్టుమెంటుకు, ప్రజలకు మధ్య వారధిగా మహిళా పోలీసులు పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. మహిళలు, బాలలు, వృద్దులపై నేరాలు జరగకుండా ముందస్తు చర్యలతో అడ్డుకట్టు వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, బయటకు చెప్పుకోలేని మహిళల సమస్యలను కూడా ఆదిలోనే అంతమొందించే విధంగా భాగా విధులు నిర్వహించిన మహిళా పోలీసులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో చక్కగా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు. కాలేజీ, స్కూళ్ల విద్యార్ధులకు మహిళా చట్టాల పట్ల, దిశా యాప్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, వంతెనలు, కల్వర్టులు, పార్కులు, రహదారులు పక్కన, పాడుబడిన భవనాలలో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, ఒపెన్ డ్రింకింగ్‌లను మహిళా పోలీసులు సమన్వయంతో అడ్డుకట్ట వేసే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేయాలని వివరించారు. గంజాయి, అక్రమ రవాణా అమ్మకం, సేవించడం చేసినా సహించేది లేదు. జిల్లా వ్యాప్తంగా జిల్లాలో పేకాట స్థావరాలపై విస్తృతంగా సహించేది లేదు, జిల్లా వ్యాప్తంగా జిల్లాలో పేకాట స్థావరాలపై విస్తృతంగా ఆకస్మిక దాడులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి పూట ఆకస్మిక దాడులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని కోరారు. రౌడీ షీటర్ల మీద ప్రత్యేక దృష్టి ఉంచాలని, వారికి సరైన పద్ధతిలో కౌన్సిలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఓ.వీ(అవుట్ ఆఫ్ వ్యూ) లో కౌన్సిలింగ్‌కు హాజరు కాని రౌడీల కదలికలను నిషితంగా పరిశీలిస్తూ వారి ఆచూకి తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రౌడీలపై ఏమైనా పెండింగ్ కేసులు గాని, పెండింగ్ ట్రైల్స్ గాని ఉంటే విచారణ త్వరగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా వారిపై తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్ అధికారులకు ప్రత్యేకంగా కేటాయించిన కేసుల వివరాలు, స్థితిగతులు, దర్యాప్తు జరుగుతున్న విధానంపై ఆరా తీసి, తగిన సూచనలు, సలహాలు అందించారు. అడిషనల్ ఎస్పీ హిమవతి, సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటికే సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం కింద ఈ పంచాయతీ పరిధిలో 870 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఇటువంటి మంచి కార్యక్రమాన్ని రూపొందించిందని , దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు రాకపోతే ఈ కాగితంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కూడా అర్హత ఉండి ప్రభుత్వం పథకాలు రాని వారిని గుర్తించి వారికి అందేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీహరిలు ప్రసంగించారు. అనంతరం సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ మోషా, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# కార్పొరేషన్ బృందానికి జాతీయస్థాయిలో ప్రశంసలు




**నెల్లూరు కార్పొరేషన్,జూలై1,ప్రభాతవార్త** కేంద్ర గృహ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గత నెల 28న ఢిల్లీలో జునిపెర్ ఆల్ ఇండియా హ్యాబిట్ సెంటర్‌లో ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అంశంపై నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించింది.అందులో 18రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.పాల్గొన్న వారిలో నేషనల్ వర్క్‌షాపులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపికచేసిన ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ బృందం పాల్గొంది.ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అంశంపై అన్ని రాష్ట్రాల మున్సిపల్ కమిషనర్లతో కార్పొరేషన్ స్థాయిలో ప్రజల జీవనతీరు,ల్యాండ్ అండ్ ప్రాపర్టీ గురించి జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో చర్చించారు.ఈ చర్చలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీలు నెల్లూరు కార్పొరేషన్ చేపట్టిన కార్యక్రమాలను అన్లైన్లో అప్లోడ్ చేయడం వంటి అంశాలపై నిర్వహకులు ప్రశంసలతో కొనియాడారు.ఈ వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ మహేష్ కుమార్ రవిరాల,కాకినాడ మున్సిపల్ కమిషనర్,జి.సూర్య సాయి ప్రవీణ్,కడప మున్సిపల్ కమిషనర్,సాయి ప్రవీణ్,కడప మున్సిపల్ కమిషనర్ ఆశాజ్యోతి, మెంబర్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ ప్రాపర్టీ టాక్స్ బోర్డు కె.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, నరసాపూర్ మున్సిపాలిటీ, ప్రభాకర్‌రెడ్డి,జాయింట్ సెక్రటరీ ల్యాండ్స్,నాగేశ్వర్‌నాయక్,డిస్ట్రిక్ పంచాయతీ ఆఫీసర్ కృష్ణ డిస్ట్రిక్ పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్నాం



**కావలి, జూలై 1 ప్రభాతవార్త:** అర్హులైన లబ్దిదారులందరికి అన్ని రకాల సర్టిఫికేట్లు అందజేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు సచివాలయంలో శనివారం 3,4,5 వార్డులకు సంబంధించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని అర్హులైన లబ్దిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగనన్న ఏ పథకం ప్రవేశపెట్టినా, ఏ కార్యక్రమాన్ని నిర్వహించినా ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందని అర్హులెవ్వరైనా గుర్తించి వారికి వర్తింపజేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఇంటింటికి వెళ్లి పథకాలు అందని అర్హులైన వారిని గుర్తించి ఆదుకోవడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమానికి మంచి ప్రజాస్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ కిరణ్, ఎయంసి చైర్మన్ నన్నిబోయిన ప్రసాద్ యాదవ్, ప్రముఖ రియల్టర్, వైసిపి నేత జనిగర్ల మహేంద్ర యాదవ్, వైసిపి నేతలు పొనుగోటి అనూరాధ, మండలి కృష్ణారావు,కలికి శ్రీహరిరెడ్డి, జంపాని రాఘవులు,కాటా శ్రీనివాసులురెడ్డి, కుందుర్తి సోదరులు, కలగయ్య, డేగా రామయ్యయాదవ్, వైసిపి నేతలు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందుతున్న టిడిపి నేత మన్నవ రవిచంద్ర



**కావలి, జూలై 1 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ టిడిపి నేత మన్నవ రవిచంద్ర ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ప్రజా మన్ననల్ని పొందుతున్నారని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ప్రశంసించారు. కావలి టిడిపి కార్యాలయంలో మాలేపాటి ఆధ్వర్యంలో శనివారం మన్నవ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేకును మన్నవ చేత కట్ చేయించారు. కేకును అందరికి పంచిపెట్టారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు గజమాలతో మాలేపాటి, మన్నవ,మలిశెట్టిలను ముంచెత్తారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ స్నేహశీలిగా మన్నవ పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన జన్మదిన వేడుకల్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయరోగ్య అష్టఐశ్వర్యాలతో జీవిస్తూ టిడిపి పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, ఏగూరి చంద్రశేఖర్, కుందుర్తి కిరణ్, పోతుగంటి శ్రీకాంత్, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని మన్నవను పూలమాలలతో, దుశ్శాలువాలతో ముంచెత్తారు.

## ఉపాధి పనులు కల్పించండి సారూ..

**వరికుంటపాడు, జులె ్1, ప్రభాతవార్తః** తమ గ్రామంలో కొంతమందికే ఉపాదిపనులు కల్పిస్తూ మరికొంతమందిని విశ్మరిస్తున్నారంటు మండలం లోని జి కొండారెడ్డిపల్లి గ్రామస్తులు ప్రజా ప్రతినిదులు,మండల అదికారుల ఎదుట తీవ్ర అసహ నాన్ని వ్యక్తంచేశారు.శనివారం జి కొండారెడ్డిపల్లి సచివాలయ పరిదిలో జగనన్నసురక్ష ప్రత్యేక క్యాంపును నిర్వహించారు.ఈసమావేశంలో తమకు ఎన్నో వారాలుగ



పనులుచేస్తున్నా పూర్తిస్తా యిలో వేతనం అందడంలేదని సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారంటు మహిళలు ప్రజాప్రతినిదులతో వాగ్వివాదానికి దిగారు.స్పందించిన జట్.పి.టి.సి రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతు ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు.అలాగే పార్టీలకతీతంగ అన్ని వర్గాలవారికి సంక్షేమ ఫలాలు అందించాలని అదికారులకు సూసించారు.ఈకార్యక్రమంలో మండల వైస్ ఎం.పి.పి దేవనబోయిన మధు మాట్లాడుతు సచివాలయ పరిధిలో వాలంటీర్లు సక్రమంగ విధులు నిర్వహించడంలేదని జగనన్న పెట్టుకున్న నమ్మకాన్ని వాలంటీర్లు వమ్ముచేస్తున్నారన్నారు.చుక్కల భూముల సమస్యలు అదికంగ వున్నాయంటు వాటిని పరిష్కరించాలని తహసిల్దార్‌ని కోరారు.అనంతరం దృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు,తహసిల్దార్ సయ్యద్‌ఇక్బాల్,గ్రామ సర్పంచ్ కుమ్మిత ప్రతాప్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శివకుమార్,వై.సి.పి నేతలు మూలే వీరారెడ్డి,కాసిరెడ్డి సుబ్బమ్మ, అన్నిశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల ఆద్వర్యంలో టి.డి.పి మేనిఫెస్టో పంపిణి

**వరికుంటపాడు, జులై 1, ప్ర భాత వార్తః** తెలుగుదేశంపార్టీ ప్రకటించిన మానిఫెస్టో పేదప్రజల పాలిట వరం లాంటిదని కాకర్లట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ అన్నారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, పామూరుపల్లి గ్రామాలలో కాకర్ల సురేష్ సూచనమేరకు ట్రస్ట్ సభ్యులు తెలుగుదేశంపార్టి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకుచురవేస్తు అవగాహన కల్పించారు.5కోట్ల మంది ఆంద్రుల భవిషత్‌కు గ్యారంటియిస్తు టి.డి.పి ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ



కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సందిరెడ్డి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం, చినక్రాకలలో జగనన్న సురక్ష



**జలదంకి,జులై1 ప్రభాతవార్తః** జలదంకి మండలం చోడవరం,చినక్రాక గ్రామాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఎం.పి.డి.ఒ శ్రీధర్,తహ సిల్దార్ బృందాలు చేపట్టి సరక్షలో ముందుగా అవగాహన కల్పించారు.అనంతరం పలుదృవీకరణ పత్రాలను అందజేశారు.ప్రజల సమస్యలను తెలుసుకోవడంప్రభుత్వ పదకాలకు అర్హులైనా ఇప్పటికి రానివారికి ఎలాంటి సర్వీసుచార్జీలు లేకుండా అందజేయడమే ప్రధానలక్ష్యమని కావున ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అదికారులు కోరారు.ఆయా గ్రామాల సచివాలయాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ,పులి సుస్మిత,బి.వెంకటకృష్ణారెడ్డ,ఎం.పి.టి.సి గొర్రిపాటి యలమందారెడ్డి,వై.సి.పినేతలు పులి భాస్కర్,వట్టికాళ్ళ బాలయ్య,వల్లంరెడ్డి నరసారెడ్డి,ఆరోన్ అన్నిశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు



**తోటపల్లి గూడూరు, జూలై 1, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు మేజర్ పంచాయతీ నుంచి శనివారం తెలుగుదేశం పార్టీ యువగళం నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా టీడీపీ నేతలు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్ ఆధ్వర్యంలో సుమారుగా వెయ్యి మందికి పైగా కార్యకర్తలు ముత్తుకూరులో నిర్వహిస్తున్న లోకేష్ భారీ బహిరంగ సభకు మోటారు సైకిల్‌పై కేరింతలు కొడుతూ ఉత్సాహంగా బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు, కొత్తకోడూరు మత్స్యకార నేత, ఆవుల మునిరత్నం మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి సోమిరెడ్డి విజయం తథ్యమన్నారు. యువగళం పాదయాత్ర తక్కువ చేసి మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి కనువిప్పు కావాలన్నారు. తొలుత మత్స్యకారులు ఆలయాల వద్ద పూజలు నిర్వహించి బాణా సంచాతో ఊరేగింపుగా అధిక సంఖ్యలో మోటారు సైకిళ్లపై పెద్దఎత్తున నినాదాలతో బయలుదేరి వెళ్ళారు. ఈ ఊరేగింపు స్థానిక ప్రజలను ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో టీడీపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రారంభించిన తలమంచి



**తోటపల్లి గూడూరు, జూలై 1, ప్రభాతవార్త :** మండలంలోని చిన్న చెరుకూరు సౌత్ ఆములూరు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపును, జగనన్న సచివాలయ కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, ఎంపీడీఓ హేమలతతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డులు, ఆదాయ, కుల, మరణ, కుటుంబ సభ్యులు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తలమించి సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారికి ఏం కావాలో తెలుసుకుని, ఏ ఒక్క పేదవాడు కూడా చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్ధేశమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో జనన, మరణ, వివాహ, ఆదాయ, కుల, ఫ్యామిలీ మెంబరు ఇలా 11 రకాల ధృవీకరణ పత్రాలను పేదల ఇంటి వద్దకే ఎటువంటి ఖర్చు లేకుండా అందిస్తామని, భారతదేశంలో ఎక్కడ వెతికినా కూడా మన రాష్ట్రంలోఅమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కనిపించవని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ చెరుకూరు సరళ, నరుకూరు మాజీ సర్పంచ్ ఆకుల మధు, చిన్న, చెరుకూరు వైకాపా నాయకులు విష్ణుకుమార్‌రెడ్డి, సచివాలయ గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లపురెడ్డి ట్రస్టు ద్వారా ఎలక్ట్రిక్ సైకిల్ పంపిణీ

**ఇందుకూరుపేట, జూలై 1, ప్రభాతవార్త :** మండలంలోని లేబూరు గ్రామంలో గల నెల మే5న జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఉగ్గాల కోటయ్య ఇచ్చిన మాట ప్రకారం దివంగత మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ని బహుమతిగా పంపిణీ చేశారు. శనివారం డీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వరిగొండ బాలయ్య, నాయుడు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, షేక్ గౌస్ భాష, చిర్తనూరు సందీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డిగారు... మీవైఫల్యాలు చెప్పండి



**పొదలకూరు జులై 1 ప్రభాతవార్త:** పొదలకూరు మండలం మరుపూరు గ్రామంలో 25 వ రోజు జనం కోసం జనసేన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీనాయకులు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు మాట్లాడుతు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వివరిస్తు జనసేన పార్టీ సిద్దాంతాను వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత సంవత్సరం అమ్మఒడి ఎంతమందికి ఇచ్చాం.ఈ సంవత్సరం ఎంతమందికి ఇస్తున్నాం అన్న విషయాలు మాట్లాడాకుండా మానాయకుడు మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నాడనే అసందర్బ ప్రసంగం చేయడం ఎంత వరకు సమంజిసమని వారు ప్రశ్నించారు.జగన్‌మోహన్‌రెడ్డి ఆయన వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు మానాయకుడు పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని వారు విమర్శించారు.7 సార్లు కరెంటు చార్జిలు పెంచి ప్రజల నెత్తిన పెనుభారం వేసిన విషయం,రాజధాని అమరావతిని గాలికి వదలివేసిన విషయం,కరెంటు బిల్లుల పేరుతో ప్రజల సంక్షేమపథకాలు ఎత్తివేసిన విషయం ఎందుకు ప్రస్తావించడం లేదని ఆయన ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క గ్రామంలో అయినా చిన్న అభివృద్ధి జరిగిందా అని ఆయన మండిపడ్డాడు.నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అని ప్రశ్నించారు.రాష్ట్రం అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనుకబడిందని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి శూన్యం...,ఇష్టానుసారంగా నాణ్యతలేని మద్యం అమ్మకాలు.. నిత్యావసర వస్తువులు పెంపుదల.పెట్రోల్ డీజల్ పెంచడం. పన్నులు ఇష్టానుసారంగా పెంచడం ఇన్ని వైఫల్యాలు పెట్టుకొని మానాయకుడు పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేసి సమస్యలు పక్కదారి పట్టిస్తున్న నీకు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సంజూ ,ప్రవీణ్, జయంత్, విష్ణు, గోవర్దన్‌కుమార్, కళ్యాణ్,వంశీ,జాన్, కార్తిక్,రియాజ్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**వింజమూరు,జులై1ప్రభాతవార్త:** వింజమూరులోని సహకార బ్యాంక్ సేవలను రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని వింజమూరు సహకార బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎ.రాంనారాయణ కోరారు. శనివారం పట్టణంలో పలు దుకాణాల వద్దకు బ్యాంక్ సిబ్బందితో కలసి వెళ్ళి బ్యాంక్ అందిస్తున్న విశేష సేవల గురించి వివరిస్తూ కరపత్రాలను అందిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సొసైటీ జిల్లా ముఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా శంకర్‌బాబు సహకార బ్యాంక్ అధికారి తిరుపాలురెడ్డి సూచనలతో సహకారబ్యాంక్‌లో ఖాతాదారులకు , రైతులకు మెరుగైన పథకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏడు రోజుల నుండి 30రోజుల వరకు 3.5శాతం, 31రోజు నుండి 45రోజుల వరకు 3.5, 46నుండి90రోజుల వరకు 4.5, 91నుండి179రోజుల వరకు 5శాతం , 180నుండి270రోజుల వరకు 5.5శాతం, 271నుండి364రోజుల వరకు 6శాతం డిపాజిట్‌లపై వడ్డీ అందిస్తామన్నారు. 1నుండి2సంవత్సరాల లోపు 7శాతం, 2సంవత స్రరాల నుండి ఆపైన 7శాతం వడ్డీ, ఆపైన 7.5శాతం, సీనియర్ సిటిజన్లకు 0.5శాతం, సీనియర్ సిటిజన్లకు 0.75శాతం వడ్డీ ఇస్తామన్నారు. రిజర్వ్‌బ్యాంక్ నిబంధనల మేరకు ఇన్సూరెన్స్ భద్రత ఉందన్నారు. బ్యాంక్ ద్వారా స్వల్పకాలిక రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, వ్యక్తిగత రుణాలు , బంగారునగలు తాకట్టుపై రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణ రుణాలు, కిసాన్‌చక్ర రుణాలుతదితర సేవలందిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ నాగ గాయత్రి, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ మల్లిఖార్జున, హరీష్, శివవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడానికి జగనన్న సురక్ష



**విడవలూరు, జూలై 1, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష పథకంతో 11 రకాల సేవలను ప్రతి కుటుంబానికి అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని మండల నాయకులు కోవూరు మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి, కాటంరెడిడ నవీన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని అన్నారెడ్డిపాలెం, అలగానిపాడు, దంపూరు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులకు జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం పలు రకాల సర్టిఫికేట్లు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యామ్ సుందర్‌రాజ్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, కొండూరు వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ, ఎంపీటీసీ కుదుముల మోహన్, జగన్‌మోహన్, సర్పంచ్‌లు గండవరపు వివేక్‌రెడ్డి, బండ్ల కవిత, సురేందర్‌రెడ్డి, ఏపీఎం హరి, వ్యవసాయాధికారి వెంకట కృష్ణయ్య, గండవరపు శ్రీనివాసులురెడ్డి, బండ్ల గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి సుజిత, హెడ్‌కానిస్టేబుల్ మస్తాన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందిపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి



**విడవలూరు, జూలై 1, ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బందిపై కొంతమంది నాయకులు దాడులు నిర్వహిస్తున్నారని విడవలూరు మండల సచివాలయం సిబ్బంది స్థానిక ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాలకు చేరుకుని వారి ఆవేదన వెలిబుచ్చారు. వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పార్లపల్లి సచివాలయంలో శశిధర్‌పై జరిగిన రెండు పార్టీల నాయకులు చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. సచివాలయ సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మూడేళ్ల వరకు ఉన్న జైలు శిక్షను ఇంకా పొడిగించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే సచివాలయం సిబ్బందికి రక్షణ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కోర్కెలు తీర్చే శ్రీ అంకమ్మ తల్లికి వేడుకగా కొర్లు ఉత్సవం



**విడవలూరు, జూలై 1,ప్రభాతవార్త :** విడవలూరు గ్రామ దేవత కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ అంకమ్మ తల్లికి రెండో రోజు మంగళవాయిద్యాల నడుమ విశేష పూజలు, గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అర్చనలు, కుంకుమ అభిషక్త్రాలు చేశారు. సాయంత్రం పూలంగి సేవ కార్యక్రమం అత్యంత వైభవంగా అమ్మవారికి అలంకరించారు. దీంతో భక్తులకు అమ్మవారు మహంకాళి రూపంలో దర్శనమిచ్చారు. రాత్రి పురవీధుల్లో గ్రామోత్సవం బ్యాండ్ మేళాలు, డప్పు వాయిధ్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా కొనసాగింది. అలాగే విద్యుత్ అలంకరణ, బాణసంచా,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా పాశం అమర్నాథ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, కాకు మధుసూదన్ యాదవ్ కుటుంబ సభ్యులు వ్యవహారించారు. ఆలయ సేవకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహ సభతో మహాజనుల సత్తా చాటుదాం



**వింజమూరు,జులై1ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకై జులై నెలాఖరున హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో భాగంగా జులై 9న ఉమ్మడి నెల్లూరుజిల్లాలో పర్యటన భాగంగా వింజమూరు మండలం గుండెమడకలలో జరిగే సన్నాహ సభతో మహాజనుల సత్తా చాటుదామని ఎంఎస్‌పి జిల్లా నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని గుండెమడకల గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మహాజన నేత మంద కృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత ఎమ్మార్పీఎస్ , ఎంఎస్‌పి సన్నాహ సభ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి ఉదయగిరి , ఆత్మకూరు నియోజకవర్గాల నుండి ఎమ్మార్పీఎస్ , ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్ మల్లెల తిరుమలేష్, కలిగిరి మండలం ఇన్‌చార్జ్ నందిపోగు వెంగళరావ్, మహిళా నాయకురాలు మందా సుజాత, నీలం శీను, గంగపట్ల నాగరాజు, జి.రవీంద్ర, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి మేనిఫెస్టో



**వింజమూరు,జులై1ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం మానిఫెస్టో పంపిణీ కార్యక్రమాన్ని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ , టిడిపి నాయకులు కాకర్ల సురేష్ తన సొంత సైన్యంతో టిడిపి మానిఫెస్టోను ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని 8మండలాలో్ల ట్రస్ట్ సైన్యంతో స్వయంగా గ్రామ గ్రామం తిరుగుతూ టిడిపి మినీ మానిఫెస్టోను విన్పిస్తున్నారు. రానున్న 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను వివరిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు 5రూపాయలకే అన్నం పెడుతూ ఆకలితీరుస్తూ , అనారోగ్య బాధితులకు ఆర్థికసాయమందిస్తూ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురవేయాలనే ఉద్దేశంతో సంజీవిని ఆరోగ్యరథం ద్వారా వైద్య సేవలు అందజేస్తూ , ఉపాదికొరకు శిక్షణా కార్యక్రమాలను ఇస్తూ , రైతులకు వ్యవసాయ పనిముట్లు అందిస్తూ కాకర్ల తనవంతు సహకారమందిస్తూ నియోజకవర్గంలో టిడిపి విజయకేతనం ఎగురవేసేందుకు తనవంతు కృషి చేస్తున్నారన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం



**బుచ్చి జులై 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో డాక్టర్స్ డే మరియు ఆడిటర్స్ డే పురస్కరించుకొని లయన్స్ క్లబ్ నూతన అద్యక్షులు పైడారవి వారిని శాలువాలు వేసి సత్కరించారు. డాక్టర్ జావిద్,డాక్టర్ కామక్షయ్యలను ఆయన సన్మానించారు.అనంతరం ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్ ్స క్లబ్ నూతన అద్యక్షులు పైడా రవి మాట్లాడుతు కనిపించే దేవుళ్లు డాక్టర్లని ఆయన ప్రశంసించారు. అలాంటి వారిని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆడిటర్లను కూడా శాలువాకప్పి పూలమాల వేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ అద్యక్షులు సప్తగిరి వెంకటేశ్వర్లు, మాజీ సెక్రటరీ రాజేంద్ర, చాటర్ ప్రెసిడెంట్ జి .సత్య నారాయణ, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ దర్శి చిన నరసింహరావు, అడిషనల్ సెక్రటరీ సరాబు వెంకట నాగేశ్వరరావు, లైన్ మెంబర్లు కోట లక్ష్మీనారాయణ, ఎం.వి నవీన్ పాల్గొన్నారు.

## సహారా సేవలకు సలాం



**బుచ్చి జులై 1 ప్రభాతవార్త** విద్యా సామాజిక రంగాలలో సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి ఎం.దిలీప్‌కుమార్ అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాలలో శనివారం 120 మంది విద్యార్దులకు ప్యాడ్స్ ,పెన్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్దులకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు., అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్దులకు అందిస్తున్న డిజిటల్ లెర్నింగ్,టోఫెల్,ఇంగ్లీషు బైలింగ్యుయల్ టెస్ట్‌బుక్స్,మూడో తరగతి నుండే సబ్జెక్ట్ బుక్స్,మూడో తరగతి నుండి సబెక్ట్ టీచర్లతో బోధన తదితర సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్దులకు ఈ సౌకర్యాలతో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు.ఈకార్యక్రమంలో సహారా ఎడ్యుకేషనల్ సొసైటీ అద్యక్షులు యజ్ఞానిభాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా రిసోర్ ్సగ్రూప్ సబ్యులు గండికోట సుధీర్‌కుమార్, ఉపాధ్యాయులు వేదవతి, నిర్మల ,బ్రహ్మారెడ్డి, వేణు,విజయకుమారి విద్యార్దులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసని అని ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం పెళ్లకూరు కాలనీలోని ప్రాథమిక పాఠశాల, పడుగుపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, ఉదయం వేళల్లో అందిస్తున్న రాగి జావ కార్యక్రమాలను శనివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలనానరు. ఏజెన్సీలు కూడా పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు, రవీంద్ర, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి




**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచే కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలోకి రావాలని ప్రముఖ కవి రచయిత, రాష్ట్ర డీజీపీ తండ్రి కసిరెడ్డి వెంకటపతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో రామనాథమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచి పట్టుదలతో భవిష్యత్తులో తానేమి కావాలనుకుంటున్నారో దానిని ఎంపిక చేసుకుని దానిని సాధించే వరకు విశ్రమించరాదని పిలుపునిచ్చారు. సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలను పనులకు పంపకుండా చక్కగా చదివించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి పచ్చిపాల కుటుంబం చేస్తున్న సేవలు కొనియాడదగినవన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ కన్న బిడ్డలుగా భావించి వారి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలకు తమ తల్లి పేరు పెట్టేందుకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చూపించిన చొరవ మరువలేనిదన్నారు. ఇప్పటికే ఈ పాఠశాలకు పలు అభివృద్ధి పనులకు తమ ట్రస్టు ద్వారా శ్రీకారం చెట్టడం జరిగిందన్నారు. త్వరలో ఈ పాఠశాలలో తమ ట్రస్టు ద్వారా సరస్వతి విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కసిరెడ్డి వెంకటపతిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి,మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి , తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన బలిజ సంఘం



**కావలి, జులై 1 ప్రభాతవార్త** కావలి జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాలలో పదవ తంగతి అత్యధిక మార్కులు సాధించిన మోర్ల గీతాంజలి, గిద్ద లూరు ఉషశ్రీలను కావలి బలిజ, కాపు సంక్షేమ సంఘం శనివారం సత్కరించి ఒక్కొక్కరికి పది వేల రూపాయలు ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ సంఘం అధ్యక్షులు, జనసేన సీనియర్ నేత తోట వెంకట శేషయ్య మాట్లాడుతూ ఈ సంఘం గౌరవాధ్యక్షులు, దాత సూరిశెట్టి గోపీకిషన్ ఈ విద్యార్థినులకు ప్రతిభా పురస్కార నగదును అందజేసి తన దాతృత్వాన్ని చాటిచెప్పారన్నారు. 80 శాతం మార్కులు సాధించిన 12 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు వంతున ఒకే వేదిక మీద ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని తోట వెంకట శేషయ్య తెలిపారు.దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరిస్తున్న ఈ డిజిటల్ యుగంలో ఇంజనీరింగ్ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనా విధానాన్ని అలవరుచుకుని నూతన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదాని గ్రూప్ ఆపరేషన్స్ మేనేజర్ జి. కళ్యాణ్ కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎస్అండ్ హెచ్ విభాగం ఆధ్వర్యంలో సృజన 2కే23 జాతీయ సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ, మెషీన్ లెర్నింగ్, ఆటో మిషన్ కృత్రిమ మేథా వంటి సాంకేతిక శాస్త్ర విభాగాల్లో లోతైన అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. అప్పుడే మెండుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈఈఈ , సివిల్, మెకానికల్ వంటి కోర్ రంగ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, ఈ రంగంలోని విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతలో సంభవిస్తున్న మార్పులను , అభివృద్ధిని నిశితంగా పరిశీలించి తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచీకరణ తరువాత భారతదేశం కంప్యూటర్ రంగంలో అగ్రస్థానంలో కొనసాగుతుందన్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ఆర్థిక వ్యవస్థలను భారతీయ ఐటీ రంగ నిపుణులు శాసిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాపులు తమ కళాశాలలో నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకశాం ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, సంయుకనత కార్యదర్శి డాక్టర్ పి. శ్రీనివాసులురెడ్డి, కోశాదికారి వై. విజయ్‌శంకర్‌రెడ్డి, కళాశాల అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎల్ఎన్ కుమార్‌లు ప్రసంగించారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## వినూత్న పథకాల సృష్టికర్త జగన్‌మోహన్‌రెడ్డి



**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని వధంగా వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా సంక్షేమ ఫలాలు ప్రజల ముంగిటికే చేరుస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అని ఇందుకు మూల కారణం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం, చెర్లోపాలెం గ్రామ పంచాయతీల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్ రావాలన్నా ప్రభుత్వ పథకాలు అందాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేనే మంజూరయ్యేవన్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో అర్హత కలిగి ఉంటే పార్టీలకతీతంగా వారికి సంక్షేమ పథకాలను నేరుగా అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే దళారీ వ్యవస్థ ఉండేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో బటన్ నొక్కితే నేరుగా నిధులు వారి వారి ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. ప్రస్తుతం ఈ జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ల కోసం ఎవరూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ముంగిటికే ఉచితంగా అందించేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేలా ప్రజలు దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, తహసీల్దార్ పద్మజ, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఘనంగా పూలంగి సేవ



**కోవూరు, జూలై 1ప్రభాతవార్త :** కోవూరు లోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మంది రంలో 20వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి, పద్మనాభస్వామి ఆధ్వర్యంలో కాగడా హారతి, పంచామృతాభిషేకం,సాయిస హస్ర నామ కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల శంకర్‌రెడ్డి నగర్‌కు చెందిన మద్దూరు సురేంద్ర కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సాయినామ సంకీర్తన, సత్సంగ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, మేనేజర్ వెంకటరమణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## నారాయణ గోమతి లో విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహణ




**నెల్లూరు,జులై1 ప్రభాతవార్త-విద్య** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్ నారాయణ గోమతి సిబిఎస్సీ పాఠశాల నందు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నారాయణహాస్పిటల్స్ వైద్యులు పాల్గొని ప్రైమరీ, ప్రీప్రైమరి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ఎజిఎం రవివర్మ మాట్లాడుతు దేవుని తరువాత ప్రాణం పోయగల సత్తా వుంది కేవలం వైద్యులకేనని,అటువంటి వైద్యులను అందరూ గౌరవించుకోవాలన్నారు. వైద్యులు చేస్తున్న విశేషకృషికి గుర్తుగా వైద్యుల దినోత్సవాన్ని నేడు జరుపుకోవటం సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదిశేషయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుధీర్, ప్రీప్రైమరీ కో ఆర్డినేటర్ దీప్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా అన్నదానం

**నెల్లూరు జూలై 1, ప్రభాతవార్త-వైద్యం** గురుపౌర్ణమి సందర్భంగా భక్తవత్సలనగర్‌లో ఉన్న శ్రీ షిర్డీసాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తున్నట్లు దేవాలయ చైర్మన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు శనివారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 3న సోమవారం గురుపౌర్ణమి రోజున ఉదయం 5గంటలకు నగర సంకీర్తన, 6గంటల 30నిమిషాలకు కాగడహారతి-క్షీరాభిషేకము, 8 గంటల 30నిమిషాలకు అలంకారము, 9గంటల 15 నిమిషాలకు సహస్రనామ పూజ, తొమ్మిదిన్నర నుండి 11గంటల 30నిమిషముల వరకు అష్టోత్తర పూజలు జరుగుతాయని కిలారి తెలిపారు. 12 గంటలకు మధ్యాహ్న హారతి అనంతరం అన్నదానము జరుగుతుందన్నారు. సాయంత్రం 7గంటలకు నగరోత్సవము ప్రారంభం అవుతుందని వెల్లడించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు ధన, వస్తు రూపేణ సహాయ సహకారాలు అందించాలని కిలారి కోరారు.

## విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు లక్షల రూపాయలు అందజేత

**నెల్లూరు సిటీ, జూలై1, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం,రేబాల గ్రామ సర్పంచ్,గ్రామస్తులు స్మశాన వాటిక అభివృద్ధి పనుల కొరకు రాజ్యసభ సభ్యులు,జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి అభ్యర్థించారు. స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్మశాన వాటిక అభివృద్ధి పనుల కొరకు విపిఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నంబరు 272ని సవరించని జగన్



**నెల్లూరు జూలై 1, ప్రభాతవార్త-వైద్యం** స్వర్ణకారులపై పోలీసులు చేస్తున్న వేధింపులకు గురి చేయబడుతున్న జీవో నంబరు 272ని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సవరిస్తానని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు మండిపడ్డారు. శనివారం నగరంలోని గుప్తాపార్కు సెంటర్లో సుబ్బారావు కార్యాలయంలో ఆయన స్వర్ణకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారులు ఎన్నో కష్టనష్టాల కోర్చి బ్రతుకు జీవనం సాగిస్తున్నారని సీఎం అవుతానే స్వర్ణకారులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ ఆ జీవో ఎలాంటి సవరణలు చెయ్యలేదని ఆరోపించారు. విశ్వబ్రాహ్మణులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ఉపయోగం లేనివిధంగా ఒక సంక్షేమ మండలిని ఏర్పచాడన్నారు. జగన్ వల్ల స్వర్ణకారులకు ఎలాంటి ఉపయోగం లేదని, స్వర్ణకారుల కోసం టీడీపీ అధికారంలోకి మరలా వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. విశ్వబ్రాహ్మణులకు తాళిబొట్లు తయారు చేసే హక్కు కల్పిస్తానని వారిని జగన్ మోసం చేశాడన్నారు. స్వర్ణకారులు పడుతున్న ఇబ్బందులన్నింటినీ నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మన సమస్యలను పరిష్కరించుకునేలా కృషి చేస్తానని పాదయాత్రలోనే ఈ విషయాలను తెలుపుతానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాయకులు, స్వర్ణకారుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సైదాపురం ఎస్ఐగా చల్లా వాసు బాధ్యతలు



**సైదాపురం జులై 1 ప్రభాతవార్త** సైదాపురం మండలం నూతన ఎస్ఐగా చల్లా వాసు శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ ప్రాంతంలో గతంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పి.నాగబాబు విధులలో నిర్లక్ష్యం వహించారనే కారణంగా జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్‌రెడ్డి సస్పెండ్ చేశారు.దీంతో ఆయనస్దానంలో సాధరణ బదలీలలో భాగంగా నెల్లూరు పట్టణంలోని సంతపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న చల్లా వాసును సైదాపురంకి ఉన్నతా ది కారులు బదలీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండల ప్రజలందరికి అందుబాటులో ఉంటు ఎటువంటి వివాదాలకు తావులేకుండా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## జగనన్న సురక్షతో ఉచితంగా సర్టిఫికేట్లు




**ఉదయగిరి జులై 1 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉదయగిరి జడ్‌పిటిసి మోడి రామాంజనేయులు,శకునాలపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లురెడ్డి ఆద్వర్ యంలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతు జగనన్న సురక్ష కార్యక్రమం జులై 1 వ తేది నుండి 30 వ తేది వరకు నెలరోజులుపాటు జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి 11 రకాల సర్టిఫికేట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అధికారుల చుట్టు తిరిగే అవకాశం లేకుండా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు జగదీష్‌బాబు, ఇఒపిఆర్‌డి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణదాతలైన వైద్యుల్ని సత్కరించడం మనందరి బాధ్యత



**కావలి, జులై 1 ప్రభాతవార్త** ప్రాణదాతలైన వైద్యుల్ని సత్కరించడం మనందరి బాధ్యత అని కావలి డివిజన్ పియంపి అసోసియేషన్ నేతలు తెలిపారు.ప్రపంచ డాక్టర్స్‌డే వేడుకల్ని పురస్కరించుకొని శనివారం ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు ప్రముఖ వైద్యుల్ని వారి వైద్యశాలలో ఘనంగా సత్కరించారు. కావలి పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, కావలి ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచిగంటి రామస్వామి, ఆనంద్ వైద్యశాల డాక్టర్ ఆనంద్, డాక్టర్ మాధవిలత, డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ నళిని పద్మ, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ పద్మజలను దుశ్శాలువలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కావలి డివిజన్ పియంపి అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.రమణయ్య, గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, సలహాదారులు యం.మాలకొండారెడ్డి, ఓ.మస్తానయ్య, ఉపాధ్యక్షులు వి.సుబ్రమణ్యంలు మాట్లాడారు. వైద్యో నారాయణో అన్న పదానికి భాష్యం చెబుతున్న వైద్యుల్ని ప్రతి ఏడాదిలాగే ఈ సారి కూడా సత్కరించడం జరిగిందన్నారు. డాక్టర్ రామస్వామి వైద్య సేవలతో పాటు వివిధ రంగాలకు చెందిన పేదల్ని ఆదుకుంటూ సహాయ సహకారాలు అందజేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఆయన పేదల డాక్టర్‌గా కొనియాడబడుతున్నారన్నారు.

## జగనన్నన సురక్ష అద్భుతమైనది



**బుచ్చి జులై 1 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం జగనన్న సురక్ష అని తహసిల్దారు సుధీర్‌బాబు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అద్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమైనదని అన్నారు.గత 7 రోజుల నుండి వాలింటర్లు ప్రతి ఇంటికి తిరిగి వారికి అవసరమైన సర్టిఫికేట్లు గురించి తెలుసుకొని వారికి ఉచితంగా అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార యక్రమం ద్వారా ప్రజలకు అత్యంత సుల భంగా ప్రజలకు సర్టిఫికేట్లు అందుతాయని తెలిపారు. అర్హులైన వారు సర్టిఫికేట్లుకోసం ధరఖాస్తు చేయడం జరిగిందని చెప్పారు.ఈకార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు సుధీర్‌బాబు, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సివిల్‌సప్లయ్ డిటి మురళీ, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్,రాచూరు సత్యనారాయణ, యానాదిరెడ్డి,వైసిపినాయకులు మోర్ల మురళీ,బట్టా విల్సన్,బట్టా ప్రవల్లిక,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## ఆనం రామనారాయణరెడ్డితో పొంగూరు, అబ్దుల్, శ్రీనివాసులరెడ్డి భేటీ



**నెల్లూరు జూలై 1, ప్రభాతవార్త-వైద్యం** వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డితో మాజీమంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు, శనివారం సంతపేటలో ఉన్న ఆనం రామనారా యణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా ఆనం రామనారాయణరెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నగర, రూరల్ నియోజకవర్గాలలోకి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేసేందుకు పలు విషయాలను వారు చర్చించుకున్నట్లు సమాచారం. అనంతరం జిల్లా రాజకీయాలపై చాలాసేపు చర్చించడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. ఈ భేటీలో వారితోపాటు అబ్దుల్‌అజీజ్ సోదరుడు అబ్దుల్‌జలీల్ ఉన్నారు. తొలుత కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి పొంగూరు నారాయణ, అబ్దుల్‌అజీజ్‌లను శాలువాలు కప్పి వారికి సాదరంగా స్వాగతం పలికారు.







## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్‌కు ధీటుగా మారిపోయాయని, ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ప్రత్యేక దృష్టియే అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా లక్ష రూపాయలు పారితోషక నగదు బహుమతులను ప్రశంసాపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బ్రతికున్న తల్లిదండ్రులను ఆనాథాశ్రమంలోనూ, రైల్వే స్టేషన్‌లలోనూ రోడ్లపై వదిలి వేస్తున్న తరుణంగా చనిపోయిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి పేరును చిరస్థాయిగా నిలిచేందుకు పచ్చిపాల కుటుంబం చేస్తున్న సేవలు నిరుపమానమని, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంతో మంది కోటీ శ్వరులున్నా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను డబ్బు పెట్టరు. అవంతా ఏసీబీ దాడుల్లోనూ, ఇత రత్రా పోవాల్సిందేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లాలో ఎంతో మంది కోటీశ్వరులున్నా వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డిలు పెద్ద మనస్సుతో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటున్నారన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేసి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు కోవూరు నియోజకవర్గస్థాయిలో మంచి మార్కులు సాధించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.,ఈ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్న పచ్చిపాల గోపాల్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కసిరెడ్డి వెంకటపతిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, మండల విద్యాశాఖ అధికారి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషక బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, , వెంకటరమణారెడ్డి, రాజగోపాల్, సాయియశ్వంత్‌రెడ్డి, శివాలయం చైర్మన్ సురేష్, జగదీష్, నాగరాజు, వంశీ, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## నగర నాయకులతో పాదయాత్రపై చర్చ



**నెల్లూరు జూలై 1, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను నగరంలో దిగ్విజయం చేయాలని టీడీపీ నేతలకు నారాయణ పిలుపునిచ్చారు. శనివారం నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో నగర డివిజను అధ్యక్షుడు ఇన్‌చార్జ్‌లతో, నారాయణ, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని సూచించారు. సుమారు 20 వేలమంది తగ్గకుండా కార్యకర్తలు యాత్రలో పాల్గొనే చూడాలని చివరాఖరి వరకు ప్రతి కార్యకర్త, నాయకుడు కోవూరు నియోజకవర్గం మొదలు వరకు యాత్రలో రావాలని నారాయణ, అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, తెలుగుమహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ళ విజేతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, పిట్టి సత్యనాగేశ్వరరావు, కాకర్ల తిరుమలనాయుడు, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, అన్నంగి ప్రసాద్, మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బాయ్య, అబ్దుల్‌జలీల్, పొత్తూరి శైలజ, కొమారి విజయ, జాఫర్‌షరీఫ్, కమ్మ కళ్యాణి, వినుకుల సుధాకర్‌రాజు, కే ప్రవీణ్, ప్రశాంత్, గుత్తా అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం ఒక చరిత్ర




**నెల్లూరు జూలై 1, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆం ధ్రప్రదేశ్ రాజ కీయ చరిత్రలో ఒక చరిత్రాత్మకమని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నగరం లోని రూరల్ ఎమ్మెల్యే కార్యాల యంలో గిరిధర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ భవి ష్యత్తు రథసారధి లోకేష్ అని కొనియాడారు. లోకేష్ పాదయాత్ర 2న రూరల్ నియోజకవర్గంలోని కాకు పల్లిలోకి ప్రవేశిస్తుం దన్నారు. ఇప్పటికే 48 నియోజకవర్గాలు పూర్తిచేసుకుని 49వ నియోజకవర్గం సర్వేపల్లిలో పూర్తి చేసుకుని ఆదివారం 50వ నియోజకవర్గంలోకి చేరుకుంటుందని ఆయన తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో అందరిని కలుసుకుంటూ అక్కడ ఉన్న సమ స్యలను తెలుసుకుని, వారితో మమేకమై పాదయాత్ర చేస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించనున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా ఆదివారం మధ్యాహ్నం 2గంటల 30 నిమిషాలకు కాకుపల్లి గ్రామ సెంటర్ నుండి పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. పాదయాత్రకి ఘన స్వాగతం పలికేందుకు రూరల్ ప్రజలు ఎదురు చూస్తు న్నారన్నారు. దీనికి మద్ధతు పలికేందుకు సంఘీభావం తెలపనున్న అభిమానులు, కార్యకర్తలు, ప్రజలందరిని వచ్చి దిగ్విజయం చేయాలని పేరుపేరునా కోరుకుంటున్నామన్నారు. ఇప్పటికే రూరల్‌లో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు కూడా పార్టీ కార్యాలయానికి వచ్చి పాదయాత్రకి మద్ధతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. 28 డివిజన్లు, 18 గ్రామాలోని ప్రజలందరూ లోకేష్‌కి స్వాగతం పల కాలని కోరారు. ఈ సందర్భంగా మొదటసారిగా రూరల్ కార్యాలయానికి విచ్చేసిన బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంబాబురెడ్డికి గిరిధర్‌రెడ్డి ధన్యవాధాలు తెలిపారు.

## అసోసియేషన్ అధ్యక్షులు మల్లి జన్మదిన వేడుకలు

బుచ్చి జులై 1 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం , కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వ హించారు.ఈసమావేశంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ చెంగల మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు అటహాసంగానిర్వహించారు.ఈకార్యక్రమంలో మండలంలోని అపరేటర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.ప్రస్తుతం ఆపరేటర్లసేవలు ఎంతో కీలకమైనవని అన్నారు.

## వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేయాలి



**కావలి రూరల్, జులై 1 ప్రభాతవార్త** వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేసిన వారికి ప్రజల్లో ఎల్లవేళలా గుర్తింపు వుంటుందని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పెన్షనర్స్ కార్యాలయంలో నేషనల్ డాక్టర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కావలి పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు అయిన డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, డాక్టర్ వి.వి.సుబ్బారావు, డాక్టర్ డి.వీరాస్వామి నాయుడు, డాక్టర్ టి.నాగమణమ్మలను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు డాక్టర్లు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ తాను వైద్య వృత్తిలోకి వచ్చిన నాటి నుండి చేసిన పలు సేవా కార్యక్రమాలు వివరించారు. కావలి, పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యశాలల డాక్టర్ల చేత ఎన్నో మెగా ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డాక్టర్లు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేస్తే ప్రజల్లో గుర్తింపు వుంటుందన్నారు. రాజకీయాల్లో ప్రవేశించిన దాని ద్వారా కూడా ప్రజలకు ఇంకా సేవ చేయగలిగానన్నారు. తన జీవితం చరమాంకం వరకు పెన్షనర్స్ రోగులకు పూర్తి ఉచిత వైద్యం అందిస్తానన్నారు. డాక్టర్ వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ తన వద్దకు వచ్చే పెన్షనర్స్ రోగులకు ఫీజులో 50 శాతం రాయితీతో వైద్య సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి బి.కె.సాయిరాంసింగ్, కోశాధికారి యేపూరు వెంకయ్య, కమిటీ సభ్యులు, సాధారణ సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా సన్నిధిలో గురుపౌర్ణమి వేడుకలు



**బుచ్చి జులై 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ పురస్కరించుకొని చండీహోమం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు కాకడాహారతి, అనంతరం క్షీరాభిషేకం, గణపతిపూజ, పుణ్యాహవచనం, ఋత్వికరణం, కలశస్థాపన, మండపారాధన, ఉదయం 8.45 నిమిషాలకు చండీహోమం నిర్వహించారు. మద్యహ్నం హారతి, తీర్ధ ప్రసాద వితరణ, సంధ్యహారతి, సాయింత్రం కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి కోలాట ప్రదర్శన భజన కార్యక్రమాలు నిర్వహించారు.రాత్రికి స్వామి వారి పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.శేజ్ హారతి, తీర్ధ ప్రసాద వితరణ జరిగాయి. ఉభయకర్తలుగా దర్శి వెంకటసత్యం, సుబ్బరత్నమ్మ, అల్లుడు క్రిష్ణం హరీష్ మణికంఠ-వెంకట సాయిలక్ష్మీ, గునుపూడి మాలకొండయ్య, సౌందర్య వ్యవహరించారు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని హోమంలో సుగంధద్రవ్యాలు వేశారు.మద్యహ్నం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద వారికి అండగా జగనన్న ప్రభుత్వం



**కావలి రూరల్, జులై 1 ప్రభాతవార్త** పేద వారికి ఎల్లవేళలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా వుంటుందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామ పంచాయతీ సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని, ఏమైనా సమస్యలు వుంటే తీర్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు కూడా మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవడానికి సిద్ధంగా వున్నారన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ఆ కార్యక్రమంలో మమ్ములను కూడా భాగస్వామ్యులను చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఏ సమస్య వున్నా ప్రజలకు అందుబాటులో వుండి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్,ఎంపిడివో కృష్ణమోహన్‌రావు, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఎంపిపి ఆలూరి కొండమ్మ, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, కావలి మండల జెసిసి కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు, సిరిపురం సర్పంచ్ జక్కంపూడి రమేష్‌బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బజారులో సబ్సిడీతో టమాటాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి




**కావలి, జులై 1 ప్రభాతవార్త** కావలి పట్టణ రైతు బజారులో సబ్సిడీ క్రిందకిలో 50 రూ పాయలకు టమోటాలు పంపిణీ చేసే కేంద్రాన్ని శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కిలో 50 రూపాయల వంతున ప్రజలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలను దృ ష్టిలో పెట్టుకొని సబ్సిడీతో కిలో 50 రూపా యలకు టమోటాలు అందించే కా ర్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారిని ఆదుకునే కార్యక్రమాల్ని చేపడుతున్నామన్నారు. అందుచేత రైతు బజారులో ఏర్పాటు చేసిన కేంద్రంలో టమోటాలు సబ్సిడీ ధరకు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నేతలు జంపాని రాఘవులు, రైతు బజారు వ్యాపారస్తులు,ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు. రైతు బజారులో వ్యాపారస్తులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

## అర్హులందరికి అభివృద్ధి ఫలాలు అందించేందుకే జగనన్న సురక్ష



**బిట్రగుంట, జులై 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మండల కేంద్రమైన బోగోలు 1వ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారులకు అవసరమైన ధృవీకరణ పత్రాలను ఎలాంటి రుసుము లేకుండా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఇంట వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికార బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల ప్రణాళికలో పొందుపర్చిన పథకాలు కూడా అమలు చేస్తూ ఎన్నికల మేనిఫెస్టోను 98 శాతం పైగా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రతి ఇంటిని గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది ఇటీవల సర్వే చేసి ఎవరికి ఇంకా పథకాలు అందలేదో వారందరి వివరాలు సేకరించారని వారందరికి ఆగస్టు 1వ తేదిన సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసాల కోర్చి అభివృద్ధి, సంక్షేమాన్ని చేపడుతుంటే టిడిపి, జనసేన నేతలు బురదజల్లుతున్నారన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలు అదుపులో వున్నాయని కేవలం ప్రతిపక్ష నేతలు, పచ్చ మీడియా సంక్షేమాన్ని చూసి ఓర్వలేక రాద్ధాంతం చేసి ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు. మీకు పథకాలు అందివుంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మద్దిబోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, గ్రామ సర్పంచ్ అనిత, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, కౌసల్య,వైసిపి నేత మేకల శ్రీను, జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ మహేష్, నాగులవరం సొసైటీ చైర్మన్ సుంకే మాల్యాద్రినాయుడు, ఎంపిడివో అమ్మిశెట్టి సుబ్బారావు, తహశీల్దార్ పసుపులేటి హేమంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**విశ్వనాథరావుపేట 1లో...** మండలంలోని విశ్వనాథరావుపేట 1వ సచివాలయంలో కూడా గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హేమంతకుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, గ్రామ ఉపసర్పంచ్ పెండ్లి వెంక టేశ్వర్లు, జెసిఎస్ మండల కోఆర్డినేటర్ కర్తం సురేంద్రరెడ్డి, నేతలు గండూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్లూరు, జులై 1 ప్రభాతవార్త** అల్లూరు సచివాలయం కార్యాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. అనంతరం ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అల్లూరు మండలంలోని అర్హులైన లబ్దిదారులకు సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సర్టిఫికేట్లు పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ చంద్రశేఖర్, కమిషనర్ ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్. దాసరి పోలయ్య, వైసిపి నాయకులు, వాలంటీర్లు, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జులై1, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్పందన ఫిర్యాదులను కమిషనర్ వికాస్ మర్మత్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి స్వయంగా శనివారం పరిశీలించారు.స్థానిక కొండాయపాళెం,పొదలకూరు రోడ్డు నందు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి,సమస్యల పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.అనంతరం స్థానిక చిల్డ్రన్స్ పార్కు ఎదురుగా ఉన్న దుకాణాల నిర్వహకులతో మాట్లాడుతూ ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకుని వాటిని ప్రజలువినియోగించుకునే విధంగా తగు జాగ్రత్తలు వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్,టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు,సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## భూలోక దేవతలు -డాక్టర్లు



**బుచ్చి జులై1 ప్రభాతవార్త** జాతీయ డాక్టర్లు దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం లోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ విద్యా ర్థులు డాక్టర్ల వద్దకు వెల్లి వారికి శుభా కాం క్షలు తెలిపారు.ఈ సందర్భంగా కర స్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు భగవంతుడు మనిషికి ప్రాణపోస్తే భూమిపై డాక్టర్లు ఆ ప్రాణాన్నికాపాడుతున్నారని అ న్నారు. డాక్టర్లు భూలోక దేవతలు అని కొనియాడారు. సీనియర్ డాక్టర్ రాఘవరెడ్డి,డాక్టర్ జావిద్,డాక్టర్ ఆనంద్, డాక్టర్ తిరుమలేష్, డాక్టర్ రాజు లకు విద్యార్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు సురేఖ, గిరిజ విద్యార్ధులున్నారు.